న్యూజెర్సీ కథల పోటీలో
సాధారణ ప్రచురణకు
స్వీకరించిన కథ

# సీకటడుతన్నాది



సైబితే స్వతంగా వుంటాది కానీండి నాకిప్పుడు సీకటడతందంటేనె బయ్యి వేత్తందండి. బయపడిపోటాకి నాను సిన్న పిల్లని కానండి.

నాను పద్దెనిమిదేళ్లొచ్చిన ఆడకూతుర్నండి. మరందుకని సీకటడ్డాక ఎవుడన్నా నా సెయ్యట్టుకుంటాడనీ బయిం నేదండి. అచ్చం మగాడిలాటి మగోడు నాకు మొగుడండి. మా ఆడిసెలో పుట్టిగిన్నెలు తప్పించి మరేవీ నేవండి. మరంచేత దొంగల బయమూ నేదండి. మరెందుకు బయపడతన్నావంటారండి. అదేనండి. నాదో ఇస్త్రతమైన బయమండి.

రెన్నెల్ల క్రితం ఈరిగాడికీ,నాకూ మనువయ్యింది. పెల్లిపందిట్లో ఈరిగాడు తెల్ల లాల్చీ, పంచె ఏసుకుని మొగిలి పుప్పులాగా మెరిసిపోయేడండి. మరి మొగిలి పుప్పులాంటి మొగుడు దొరికేదండీ ఆడదానికి కావలిసిందే! ఆడికి నేనంటే గొప్ప పేమండి. పేమంటే పేమేంటని లనకండి. పేమ చాలా కరీదయిన మాటయి పోయిందండి. అది కారుల్లోనూ, బిల్డింగుల్లోనూ, సినీమాల్లోనూ వుండిపోతందండి. పేమ గొప్పోల్ల గూట్లోనే వుండి పోయిందండి. మరి నావరకూ ఈరిగాడ్ని సూడకుండా నేనుండలేనండి - నన్ను సూడకుండా ఆడుండలేడండి. మరి దీన్నే పేమంటారని నే నమకుంటన్నానండి.

మా పెల్లయిన రోజే ఈరిగాడు నన్నాల్లింటికి తీసుకొచ్చీసేడండి. మా బాప్పగారి గుడిసె సానా సిన్న గుడిసండి. మా అమ్మగారిదీ గుడిసేనండి. కాపోతే రెండు గదుల్లాగా మద్దిన తడిక పెట్టామండి. మా బాప్పగారి గుడిసె అలా కాదండి. ఒకటేగదండి. ఒక మూల వంటగిన్నెలండి. మరొక మూల దుర్గమ్మోరి ఫోటో అండి. అదే వంటగదీ, అదే పూజగదీ, అదే పడక గదీనండి. మాకు మంచాల్లేవండి. ఇంటిల్లిపాదీ సాప మీదే పడుకోవాలండి.

మా కార్యం రోజు మా బాప్ప సానా ఇబ్బంది పడిందండి. ఆ రోజు మా మావయ్య తాగి సారాకొట్లోనే తొంగున్నాడండి. మా మరిది స్నేయితుడి దగ్గిరికి పడుకోడానికి ఎల్లిపోయేడండి. మా ఆడపడుచు పక్కింట్లో పడుకుందండి. మా బాప్ప మాత్రం గుడిసె బయట సలిలో అలాగే ముడగదీసుక్కూర్చుందండి. అలా ఈరిగాడ్నీ, నన్నూ ఏకాంతం సేసి కార్యం జరిపించేరండి. నాకు సిగ్గేసిందండి. కానీ ఈరిగాడి మురిపెంలో అన్ని సిగ్గులొగ్గేసి ఆడ్ని కావలించుకుని వుండిపోయేనండి. దుర్గమ్మోరు మమ్మల్ని సూత్తన్నట్లనిపించిందండి. దీపం తీసేత్తానని అన్నానండి. ఈరిగాడు ఒప్పుకోనేదండి. 'నట్టింట్లో దీపం అట్టా ఎలుగుతానె వుండాల. సీకటింట్లోకి దెయ్యాలొత్తాయ'న్నాడండి. అప్పుడా పెయత్నం మానుకున్నానండి.

అలా మా బాప్పింట్లో అందరూ రెండ్రోజులిబ్బంది పడ్డారండి. మూడో రోజు మా బాప్ప అందరికీ ఇంట్లోనే సాపలు పరిసేసిందండి. ఇటు సివర నేనూ-ఈరిగాడండీ, అటు సివర బాప్ప- మావయ్యండి. మద్దిన మరిదీ-ఆడపడచూనండి. ఈరిగాడు రోజూ నన్ను నానా రకాలుగా రెచ్చగొట్టేడండి. నాను కరిగిపోనేదండి. ఆడు మరీ సిలిపిమడిసండి. నాకు కితకితలు పెట్టేడండి. నాకు నవ్వొచ్చిందండీ—కోపమొచ్చిం దండి.

మా బాప్ప వొయసొచ్చినా వొయసు పిల్లలాగే వుంటుందండి. మా బాప్ప నాకు బాప్పలాగ వుండదండి.సూసినోల్లు మమ్మల్ని అప్పసెల్లెల్లనుకుంటారు కాని అత్తా-కోడల్లు అనుకోరండి. ఆ రోజు మావయ్య తాగొచ్చి కదలకుండా బాప్ప పక్కన తొంగున్నాడండి.

అలా రెండు రోజులు గడిసిపోయేయండి. ఈరిగాడికి నామీద గొంతుదాకా కోపమొచ్చిందండి. నన్ను సూత్తూనే కస్సుమనీవోడండి. నా బాద అర్దం సేసుకునీవోడుకాదండి. అంత మందిని సుట్టూ పెట్టుకుని ఆడి కోపం ఎట్టా సల్లార్చాలో తెలిసేది కాదండి.

ఆడు నాల్రోజులు తెగ ఇబ్బంది పడ్డాడండి, నన్నిబ్బంది పెట్టేడండి. నన్ను ముద్దులు పెట్టుకుని నా వొల్లంతా తడివి తడివి మీదికి లాక్కునీవోడండి. నాను గాజులు సప్పుడు కాకండా గాజుల్ని చేతిపైకి జరుపుకునీదాన్నండి. పట్టాల సప్పుడు కాకండా పట్టాల్ని పిక్కలమీదికి లాక్కునీదాన్నండి. ఊపిరినబడకుండా వూపిరి బిగపట్టేదాన్నండి. సిగ్గు పడకుండా నిజం సెప్పాలంటే ఆడు నాదగ్గిరికి వొచ్చినప్పుడు నా నరాలు జివ్వుమనీయండి. కానీ ఆడకూతుర్ని కదండీ- దయిర్నం సేయలేనుకదండీ.

ఆ డొకరోజు ప్రొద్దున్న పనిలో కెల్లేప్పుడు నన్ను బెదిరించేడండి. సందేల

# చెన్నారెడ్డి - చిరంజీవి జాతకం ఒకటే!

# అయిదవ సంఖ్యవారు స్వయంకృషితో రాణిస్తారు!



— డాక్టర్ పి.ఎ.రామన్

ఏ సంవత్సరములో అయినా, ఏ నెలలో అయినా 4, 13, 22, 31 తేదీలలో జన్మించిన వారి సంఖ్య 4. ఈ సంఖ్యకు అధిపతి రాహువు. పురాణముల ప్రకారం నాలుగు వేదములు, నాలుగు దిక్కులు మొదలగునవి చెప్పుట వలన ఈ నాల్గవ సంఖ్యకు ప్రత్యేకత వుంది.

వీరికి అణకువ, వినయం అధికం. అందరి యెడల ప్రేమగా వ్యవహరిస్తారు. వీరిది కష్టించి పని చేసే స్వభావం. చిన్న చిన్న పొగడ్తలకు పొంగిపోతారు. మంచి వ్యవహార జ్ఞానులు. సున్నిత మనస్కులు. నీతి నియమాలు కలవారు. దైవభక్తి పరాయణులు, సందేహ స్వభావమయిన మనస్సు కలిగినవారు, ఏ విషయాన్న యినా బాగా ఆలోచించిగాని ముందుకు సాగరు. ఆత్మ గౌరవాన్ని కాపాడుకొనుటకు సదా కృషి చేస్తారు. చంచలమయిన మనస్సు కలిగినవారు అగుటచే కొన్ని సమయాలలో అతి ఉత్సాహము, మరికొన్ని సమయా లలో అతి నిరుత్సాహమునకు లోనగుదురు. వీరికి మానసిక దృఢత్వం తక్కువ. వీరు మంచి నడవడిక వలన స్నేహ బృందములను పెంచుకుంటారు. వీరు ఎక్కువగా ప్రశాంత జీవితాన్ని గడుపుటకు ఆసక్తి చూపిస్తారు. వీరికి కళల పట్ల ఆసక్తి! ఖచ్చితముగా మాట్లాడే స్వభావులు.

ఈ 4వ సంఖ్య వారికి మధ్య వయసులో వివాహం జరుగుతుంది. స్త్రీలకి వివాహానంతరం కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ. వీరికి గృహ జీవిత విషయంలో సామాన్యమయిన సంతృప్తి. కుటుంబ జీవితంలో అభిప్రాయ భేదములు ఎక్కువ. ఈ నాల్గవ సంఖ్య వారు, 1,2,6 సంఖ్యల వారిని వివాహం చేసుకొనుట ఉత్తమం.

ఆర్థిక విషయాలలో వీరికి ఖర్చు ఎక్కువ. తమ వృత్తి పట్ల నమ్మకం, విధాయితీ కలిగి వుందురు. ధన సంపాదన విషయంలో వీరికి శ్రద్ధ తక్కువ. వీరికి మధ్య వయసు నుండి ఆర్థిక విషయాలలో ప్రోత్సాహంగా వుండగలదు. అనారోగ్య లోపాలూ ప్రారంభమవుతాయి.

మెదడుకు, ఎముకలకు సంబంధించిన చికాకులు ఎక్కువ. వీరికి తూర్పు, దక్షిణ ముఖములు కలసి



— వి.సత్యనారాయణ

ఇంటికి రానన్నాడండి. వాకు బయివేసిందండి. ఆదు విజంగా ఇంటికి రాడేవో వనుకున్నానండి. ఆదు దేంతోనన్నా పోతాడేవో వనుకున్నానండి. కాని ఆడా రోజు ఆలిశ్యంగా వొచ్చేడండి. ఆదు తాగొచ్చేడండి. వాకు మనసంతా గుబులు గుబులుగా అయిపోయిందండి. నేనాడ్ని మకపెట్టలేక పోతన్నానేమోనని అమకున్నానండి.

ఆ రోజు వర్షం పడిందండి. బురద కాళ్ళతో తూలుకుంటూ వొచ్చేడండి. రాటం రాటం సాపమీదకెళ్లి తొంగున్నాడండి.


ఆ డొచ్చిన కొంచెం సేపటికి మామయ్యొచ్చేడండి. మామయ్య తాగాడో లేదో కానీ మామూలుగానే వున్నాడండి. బాప్ప మావయ్యకి వక్కం పెట్టి, గిన్నెలు సర్దేసి మావయ్య పక్క కెల్లి పడుకుందండి.

మరిదీ, ఆడపడచూ మంచి నిద్రలో వున్నారండి. బాప్ప గాజులు చప్పుడయితే అటు తిరిగి సూడకూడదనుకుంటూనే సూసేనండి. బాప్ప,మావయ్య కావలించుకుని పడుకున్నారండి. ఆల్లిద్దరూ కదులుతుంటె ఆల్ల నీడలు గోడల మీద కదులుతున్నాయండి.

వాకు సిగ్గూ, దయిర్నవూ ఒకసారే వొచ్చీయండి. ఈరిగాడిమించి లెగిసెల్లి దీపం ఆర్పేసానండి. ఈరిగాడు తెలివేసే వున్నాడండి. ఆదు రెండు సేతుల్తోటీ నా నడుం చుట్టి బొడ్డు దగ్గిర ముద్దెట్టుకున్నాడండి. నా ప్రాణం జివ్వుమందండి. ఆదు ఆగేట్టు లేడండి. ఆ సీకటింట్లో ఆదు ఆ యేల సంతోసంగా నిద్దరోయేడండి.

కానీ తరవాత్తరవాత దీపం ఆర్పేత్తంటే ఆదు వొప్పుకోవట్లేదండి— 'నట్టింట్లో దీపం అట్టా ఎలుగుతానె వుండాల' అంటున్నాడండి. కానీ ఆదు నా దగ్గిరకి రాటం మాత్రం మానట్లేదండి. నాకర్మం పగోల్లగ్గూడా వొద్దండి. కానీ వాలాటోల్లకి చాలా మందికి రోజు ఈ బాద తప్పదేమోనండి. ఎలుతుర్లో, ఒక గదిలోనే రెండు సంసారాలు జరిగిపోటం-అబ్బ-అసియ్యవేత్తందండి — సిగ్గేత్తందండి— బయివేత్తందండి— నా కిప్పుడు సీకటడతందంటేనే బయివేత్తం దండి. ●

## పనికిరాని పరిజ్ఞానం




### నీటి పరుపు

హాలీవుడ్ నటీమణి బొడెరిక్ (టార్జాన్ ఫేమ్) నీటి పరుపుపైనె పవళిస్తుందిట. ఇట్లా చాలా మంది నటీ నటులు నీటి పరుపులపైనే పడుకుంటారట. కొంత మందయితే ఎక్కడ పడుకుంటారో చెప్పరట. ఆ విషయాన్ని చాలా రహస్యంగా వుంచుతారట. చార్లీహాల్ 1970లో కాలిఫోర్నియాలో ఓ రకం నీటి పరుపును తయారు చేసాడు. రెండు పొరల భాగాన్ని పూర్తిగా నీటితో నింపటమే తరువాయి, అది చక్కని పరుపుగా తయారవుతుంది. ఈ పరుపులు చాలా సెక్సీగా వుంటాయి. అందుకే అవి తెగ అమ్ముడు పోయాయి. ఆ పరుపుమీద జంటలు దొర్లుతున్నట్టు వూహించుకుంటూ వుంటే యమ ఇదిగా వుంటుంది అంటాడు ఈయన. కానీ తనకి బాగా తెలిసిన వాళ్ళతో మాత్రం ఇట్లా అంటాడుట. "నిజానికి నీటి పరుపుమీదకన్నా, తివాసి మీద శృంగారం జరుపుకోటమే బావుంటుంది. మరీ ఖచ్చితంగా చెప్పలంటే నేలమీద ఈ రెంటికన్నా బావుంటుంది!"

— రిలేకరి

వస్తాయి. అదృష్ట రత్నం గోమేధికం. లైట్ పసుపు రంగు, బూడిద తేనె రంగు వంటి దుస్తులు ధరించిన మంచిది. ఆభరణములలో వెండి శుభప్రదమయినది. వీరికి 1, 2, 10, 11, 19, 20 తేదీలు బాగుగా కలసి వస్తాయి.

ఈ నాల్గవ తేదీన జన్మించిన వారు గణపతి, దుర్గ పూజను చేయుట మంచిది. మర్రి చెన్నారెడ్డి రామానుజాచార్యులు, త్యాగరాజస్వామి, కృష్ణరాజ వడయార్, జార్జి వాషింగ్టన్, శ్రీమతి షావుకారు జానకి, జంధ్యాల పాపయ్య శాస్త్రి, రేలంగి, మెగాస్టార్ చిరంజీవి, వసంతదాదా పాటిల్ మొదలగువారు ఈ 4వ సంఖ్యలోనే జన్మించారు.

### 5వ సంఖ్యవారి జాతక వివరణ

5, 14, 23 తేదీలలో జన్మించినవారు 5వ సంఖ్యవారు అగుదురు. పురాణ శాస్త్రం ప్రకారం పంచభూతములు, పంచేంద్రియాలు, పంచలోహములు, పంచాంగము మొదలయినవి ఈ సంఖ్యలో వచ్చుట వలన ఈ సంఖ్యకు విశిష్టమయిన స్థానం వున్నది. ఈ 5వ సంఖ్యకు అధిపతి బుధుడు.

వీరికి మంచి శాస్త్రజ్ఞానం, వాక్చాతుర్యం, శరీర బలం కంటె బుద్ధి బలం అధికం. ఆలోచనలను త్వరగా మార్చుకుంటారు. మంచి పట్టుదల, అధికమయిన కోపం, ఏక సంధాగ్రాహులు. జ్ఞాపకశక్తి ఎక్కువ. ఎదుటివారి మోసమునకు తేలికగా లొంగి పోతారు. పరులకు సహాయ సహకారాలు చేస్తారు. స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తారు.

వీరి వైవాహిక జీవితం అంత ఆనందదాయకంగా వుండదు.పరస్పర వివాదముల వలన గృహ జీవితం కన్నా, ఏకాంత జీవితంపై మక్కువ ఎక్కువ! 5వ సంఖ్య వారు 2, 6, 9 సంఖ్యల వారిని వివాహం చేసుకొనుట మంచిది.

ఆర్థిక విషయాలలో 24, 27, 36 సంవత్సరములలో మంచి అభివృద్ధి. డబ్బు కూడబెట్టుటలో ఎంత మాత్రం శ్రద్ధ చూపరు. వీరికి జ్ఞాన, విజ్ఞాన, బోధనా వృత్తులలో మంచి గుర్తింపు లభించగలదు. ఎవరైనా వీరి సలహా, సహకారముల వలన మంచి అభివృద్ధి సాధించ గలుగుతారు.

వీరికి ఆరోగ్య విషయాలలో మెలకువ చాలా అవసరం. వీరికి నరముల బలహీనత మానసిక బాధ, తలకు సంబంధించిన చికాకులు తలయెత్తగలవు. వీరికి బుధ, శుక్రవారములు బాగుగా కలసి రాగలవు. ఉత్తర దిక్కు ఇల్లుగాని, సంస్థలుగాని కలసి వస్తాయి. వీరి అదృష్ట రత్నం జాతి పచ్చ. వజ్రం కూడా బాగా కలసి వస్తుంది. వీరికి ఆకుపచ్చ, తెలుపు, లైట్ బ్లూ వర్ణం కలిగిన దుస్తులు ధరించుట శుభప్రదం. వీరికి 2, 5, 14, 23 తేదీలు బాగా కలసివచ్చును. వీరు గాయత్రి, వెంకటేశ్వరస్వామిని పూజించుట మంచిది.

గౌతమ బుద్ధుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, షేక్స్పియర్, జైల్ సింగ్, తిలక్, చిత్తరంజన్ దాస్, దామోదరం సంజీవయ్య, భుట్టో, బెజవాడ గోపాలరెడ్డి, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మొదలగువారు ఈ సంఖ్యా జాతకులే! ●